క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం



కబడ్డీ క్రీడాకారులతో మురళి

గంట్యాడ: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని విశాఖపట్నం సీబీఐ ఆఫీసర్ రంభ మురళి అన్నారు. మండలంలోని పాల్లంకిలో వీరాంజనేయ స్వామి తీర్థం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కబడ్డీ, ఎడ్లబళ్ల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తీర్థాలు, జాతరల సందర్భంగా ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కేవీ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

కేసుల్లో ఇరుక్కోవద్దు



ఒంపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ లక్ష్మణరావు

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఎస్‌ఐ కె.లక్ష్మణరావు కోరారు. ఎన్నికల నిబంధనలపై మండలంలోని ఒంపల్లిలో గ్రామస్తులకు శుక్రవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ప్రతి ఒక్కరూ పక్కాగా పాటించాలని, అనవసరంగా గొడవలకు దిగి కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. నిబంధనలను అతిక్రమించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్‌ఐ ఎల్.గోపీనాథ్ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి రెడ్డిపేట గ్రామానికి చెందిన పది కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. రెండు రోజుల కిందట వీరంతా వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వెళ్లగా.. అక్కడ ఇమడలేక మళ్లీ వైఎస్సార్‌సీపీలోకి వచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రెడ్డి త్రినాథ్, రెడ్డి ఆసిరినాయుడు, ఆదినారాయణ, పండు, జనార్దన్ రెడ్డి, మణి, ధర్మ, గవిడి లక్ష్మణరావు మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, మీసాల వరహాలనాయుడు, ఇప్పిలి గోవింద, కర్లపు ఆది, గవిడి సురేష్, యల్లంటి శివ, బోడసింగి సత్యం, జమ్ము ఆదినారాయణ, రాజారావు, రొబ్బి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి వైద్యపరీక్షలు చేయాలి



పీహెచ్‌సీ సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

శృంగవరపుకోట: వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి(డీఎంహెచ్‌ఓ) డాక్టర్ ఎస్.భాస్కరరావు సూచించారు. కొట్టాం పీహెచ్‌సీలో వైద్యసిబ్బందితో శుక్రవారం మధ్యాహ్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసవానంతర మరణాలు ఉండకూడదని, మాతా శిశు సంరక్షణ తమ ప్రధాన కర్తవ్యంగా భావించాల ని సిబ్బందికి చెప్పారు. ఆరోగ్య కార్యక్రమాలు, ప్రగతిపై సమీక్ష నిర్వహించి, పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో వడదెబ్బపై అవగాహన సదస్సులు, బస్ స్టేషన్‌ల వద్ద ఓఆర్‌టీ కార్నర్‌లు నిర్వహించాలని కోరారు. సమా వేశంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఆరోతరగతిలో ప్రవేశాలకు పరీక్ష రేపు

గంట్యాడ/వేపాడ/మెరకముడిదాం: గంట్యాడ మండలంలోని మదనాపురం, వేపాడ మండల కేంద్రం, మెరకముడిదాం మండలంలోని గర్భాం మోడల్ స్కూళ్లలో 2024–25 విద్యాసంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈమేరకు ఆయా మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు ఆర్. రామకృష్ణారావు, రావాడ ఈశ్వరరావు, డి.వి.ఎస్.అరుణ శుక్ర వారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల (మోడల్ స్కూళ్ల) వద్దకు ఉదయం 9 గంటలకు చేరుకోవాలని, హాల్‌టికెట్‌తో పాటు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో తీసుకుని రావాలని పేర్కొన్నారు.

మండుటెండలోనూ.. పోటెత్తిన ప్రజాభిమానం

- బొత్స నామినేషన్‌కు తరలివచ్చిన జనసందోహం
- గరివిడి నుంచి చీపురుపల్లి వరకు వేలాది మంది కార్యకర్తలతో ఊరేగింపు
- సంక్షేమ, అభివృద్ధి పాలనకు మద్దతివ్వండి : మంత్రి బొత్స



నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న బొత్స సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు



ఆర్‌ఓకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అభ్యర్థి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: మండుతున్న ఎండలకు ఇంటి నుంచి బయటకు రావడానికే భయపడిపోతున్న పరిస్థితుల్లో మంత్రి బొత్స సత్యనారాయణ నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు పోటెత్తారు. గరివిడి నుంచి చీపురుపల్లి వరకు జన సునామీ కనిపించింది. మండుటెండలో వేలాది మంది కార్యకర్తలు సీఎం చిత్రపటాలు, వైఎస్సార్‌సీపీ జెండాలతో ర్యాలీగా రావడంతో చీపురుపల్లి, గరివిడి పట్టణాలు పులకించిపోయాయి. గరివిడిలోని మంత్రి బొత్స క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం సుమారు రెండు వేల బైక్‌లతో ర్యాలీ ప్రారంభమైన ర్యాలీ చీపురుపల్లి వరకు కొనసాగింది. చీపురుపల్లికి ర్యాలీ చేరుకోగానే హడ్కోకాలనీ, ఆంజనేయపురం, కుమ్మరికాలనీ, వంగపల్లిపేట, రెడ్డిపేట, అంబేడ్కర్‌నగర్, రామాంజనేయ కాలనీ, తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు రోడ్లపైకి వచ్చి మంత్రి బొత్సపై పూలు జల్లుతూ స్వాగతం పలికారు. ఆంజనేయపురం వద్ద జెడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష ఆధ్వర్యంలో మహిళలు గుమ్మడికాయలతో మంత్రి బొత్సకు దిష్టి తీశారు. అలాగే మూడు రోడ్ల జంక్షన్ వద్ద గజమాలతో బొత్సను సత్కరించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించి అక్కడ నుంచి ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి ఆర్‌ఓ బి. శాంతికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు మూడు రోడ్ల జంక్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వేసే ప్రతీ ఓటు ప్రతిపక్షాలకు చెంప పెట్టు కావాలన్నారు. సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గం నుంచి ఇంతవరకు తనను మూడు సార్లు గెలిపించారని.. ప్రజలు ఇచ్చిన అవకాశంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మరోసారి ఎమ్మెల్యేగా తనకు.. ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.

అభివృద్ధి పథంలో జిల్లా..

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాలనలో జిల్లా అభివృద్ధిపథంలో పయనిస్తోందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాల, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కావడం అభినందనీయమని చెప్పారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఒక్క రూపాయి లంచం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.

కూటమి ఎత్తులు చిత్తు చేయండి..

ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థి ఎత్తులను వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చిత్తు చేయాలని జెడ్పీ చైర్మన్, ఉత్తరాంధ్ర డిప్యూటీ కో ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. 2004 నుంచి మంత్రి బొత్సపై ఎంతోమంది పోటీ చేశారని, ప్రస్తుతం వారంతా ఎక్కడ ఉన్నారో తెలియదని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఎన్నికలో కూడా బొత్సపై పోటీ పడుతున్న వ్యక్తి మే 13 తర్వాత ఎక్కడ ఉంటాడో తెలియదన్నారు. 2019లో ఉమ్మడి విజయనగరం జిల్లాలో మూడు పార్లమెంట్, 9 అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్నట్లే త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూడా అన్ని స్థానాలూ వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే మీసాల నీలకంఠంనాయుడు, రాజాం నియోజకవర్గ పరిశీలకుడు కేవీ సూర్యనారాయణరాజు, ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొత్స సందీప్, నాలుగు మండలాల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, మీసాల విశ్వేశ్వరరావు, బమ్మిడి అప్పలస్వామి, కొణిశ కృష్ణంనాయుడు, కోట్ల వెంకటరావు, తాడ్డి వేణు, బూర్లె నరేష్, పొట్నూరు సన్యాసినాయుడు, శీర అప్పలనాయుడు, వరదా ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బొత్స అప్పలనరసయ్య నామినేషన్



నామినేషన్ వెసెందుకు వెళ్తున్న అప్పలనరసయ్య, తదితరులు



అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బొత్స అప్పలనరసయ్య కుటుంబ సభ్యులు, నాయకులు

గజపతినగరం రూరల్/గజపతినగరం: వైఎస్సార్‌సీపీ గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా బొత్స అప్పలనరసయ్య శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల ఏడు నిమిషాలకు నామినేషన్ వేశారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గజపతినగరం చేరుకోగానే.. ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, తదితరులు సంఘీభావంగా ర్యాలీలో పాల్గొన్నారు. అంతకుముందు అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంతరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్‌రెడ్డి వెంట ఉన్నారన్నారు. బొత్స అప్పలనరసయ్యను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎండలు మండుతున్నా అభిమానులు అధిక సంఖ్యలో రావడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రజా స్పందన చూస్తుంటే 175 స్థానాలూ వైఎస్సార్‌సీపీ గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బొత్స అప్పలనరసయ్య సతీమణి అనురాధ, కుమారుడు బొత్స సాయిగురినాయుడు, నాయకులు ప్రభూజీ రాజు, నారాయణమూర్తి రాజు, పీరుబండి జైహింద్‌కుమార్, గార తవుడు, రౌతు రాజేశ్వరి, రాపాక సూర్యప్రకాష్, వర్రి నరసింహమూర్తి, గొర్లె సరయు, బూడి వెంకటరావు, కృష్ణార్జున, బొద్దల చిన్నంనాయుడు, బెల్లాన జ్ఞానదీపిక, గేదెల సింహాద్రి అప్పలనాయుడు, చల్లా చల్లంనాయుడు, వి.ముత్యాలనాయుడు, బెల్లాన త్రినాథరావు, కె.ఆదినారాయణ, మండల సురేష్, రేగ సురేష్, మిత్తిరెడ్డి రమేష్, మంత్రి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు 8 నామినేషన్లు

గజపతినగరం నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం ఎనిమిది నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌ఓ సూర్యకళ తెలిపారు. వైఎస్సార్‌సీపీ నుంచి బొత్స అప్పలనరసయ్య మూడు సెట్లు వేయగా బొత్స సతీమణి దేవి అనురాధ ఒక సెట్‌ను దాఖలు చేశారు. టీడీపీ నుంచి కొండపల్లి శ్రీనివాస్ రెండు సెట్లు దాఖలు చేయగా, ఆయన సతీమణి కొండపల్లి లక్ష్మీసింధు ఒక సెట్ దాఖలు చేశారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థిగా లెంక సూర్యారావు నామినేషన్‌ను వేశారు.

కిక్కిరిసిన ‘కోట’

- అట్టహాసంగా కడుబండి నామినేషన్



ఎస్.కోటలో కడుబండి శ్రీనివాసరావు ర్యాలీ



ఆర్‌ఓకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు

శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణం జనసంద్రమైంది.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు నామినేషన్‌కు ప్రజలు పోటెత్తారు. రైతులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, కూలీలు, అధిక సంఖ్యలో హాజరై జయహో జగన్ నినాదాలతో హోరెత్తించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు కొత్తవలసలోని తన ఇంటి నుంచి కడుబండి శ్రీనివాసరావు వేలాదిగా వచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో కలిసి నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. గోల్డ్‌స్టార్ జంక్షన్, సంతపేట, లక్కవరపుకోట, సోంపురం, బొద్దాం, వెంకటరమణపేట జంక్షన్ల మీదుగా ర్యాలీ సాగింది. 10.30 గంటల సమయంలో ఎస్.కోటలోని దేవీ ఆలయం వద్దకు ర్యాలీ చేరుకోగానే.. కడుబండి శ్రీనివాసరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు.

హోరెత్తిన నినాదాలు..

ఆకుల డిపో నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా దేవీ జంక్షన్ వరకు సాగిన ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొని ‘కడుబండి గెలుపు – కోటకు మలుపు... శ్రీనివాస్ గెలుపు – అభివృద్ధికి పిలుపు.. అంటూ నినాదాలు చేశారు. అలాగే జై జగన్.. జై కడుబండి అంటూ పట్టణాన్ని హోరెత్తించారు. దేవీ జంక్షన్‌లో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే హైమావతి, ఎమ్మెల్సీ కె.రవిబాబు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.నాయుడుబాబు, డీసీసీబీ చైర్మన్ వి.చినరామునాయుడు, తదితరులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.కస్తూరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, పట్టణ అధ్యక్షుడు షేక్ రహమాన్, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, ఐదు మండలాల అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

సదా రుణపడి ఉంటా...

దేవీ జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కడుబండి శ్రీనివాసరావు ఆర్‌ఓ మురళీకృష్ణకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2019లో నన్ను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. అలాగే మరోసారి తనను గెలిపిస్తే జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.

ఉరకలెత్తిన ఉత్సాహం



బొత్స సత్యనారాయణ నామినేషన్‌కు వెళ్తున్న లవిడాం కార్యకర్తలు



మెరకముడిదాం: మంత్రి బొత్స నామినేషన్‌కు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



వేపాడ: పాటూరు వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తల సందడి..

- నామినేషన్లకు పోటెత్తిన అభిమానులు

గుర్ల: వైఎస్సార్‌సీపీ నుంచి చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని 42 పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు, యువత శుక్రవారం బయలుదేరి వెళ్లారు. గ్రామాల్లో బైక్ ర్యాలీ చేస్తూ సందడి చేశారు. వైఎస్సార్‌సీపీ జెండాలు ఊపుతూ, పార్టీ టీ షర్టులు ధరించి నామినేషన్‌కు ఉత్సాహంగా తరలి వెళ్లారు.

తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మెరకముడిదాం: మంత్రి బొత్స సత్యనారాయణ చీపురుపల్లి ఎమ్మెల్యేగా నామినేషన్ వేయడంతో ఆయనకు మద్దతుగా మండలం నుంచి సుమారు 500కుపైగా బైక్‌లతో అభిమానులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్‌వీ రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, కేఎస్ఆర్‌కే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కొత్తవలస: నామినేషన్ కార్యక్రమానికి వెళ్తున్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు



లక్కవరపుకోట: కడుబండికి మద్దతుగా నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరిన గంగుబూడి గ్రామ నాయకులు, అభిమానులు

దారులన్నీ కోట వైపే

కొత్తవలస/లక్కవరపుకోట: ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నామినేషన్ కార్యక్రమానికి లక్కవరపుకోట, కొత్తవలస, వేపాడ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. పార్టీ జెండాలు చేతబూని ఆటోలు, బైక్‌లు, కార్లతో ర్యాలీతో బయలుదేరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

- ఎన్నికల ప్రచారంలో గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి అప్పలనరసయ్య



రామన్నపేటలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లూ పాలన సాగించారని గజపతినగరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని రామన్నపేట, జిన్నాం, లింగాలవలస గ్రామాల్లో శుక్రవారం సా యంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు ఘ నస్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ప్రచారంలో అప్పలనరసయ్య మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి పాలన కొనసాగాలంటే సీఎంగా జగన్ కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈఐదేళ్లలో నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. జెడ్పీ టీసీ గార తవుడు, నాయకులు బొత్స సాయి గురునాయుడు, మండల సురేష్, బెల్లాన త్రినాథరావు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

బొండపల్లి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్‌శాఖ ఏఈఈ ఆర్.శంకరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని బొండపల్లి,చందకపేట,గెద్దపేట గ్రామాల్లో విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలు తొలగించనున్నందున సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

లచ్చన్న అడుగుజాడల్లో నడవాలి..



గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కె.అప్పారావు,పి.అప్పారావు, తదితరులు

గజపతినగరం: కల్లు గీత కార్మికుల సమస్యలను చట్టసభల్లో ఎప్పటికప్పుడు ప్రస్తావించే గౌతు లచ్చన్న అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కల్లుగీత వృత్తిదారుల సంఘ జిల్లా అధ్యక్షుడు కె. అప్పారావు పిలుపునిచ్చారు. లచ్చన్న 18 వర్ధంతిని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు పురం అప్పారావు, నియోజకవర్గ నాయకులు కె.సూరప్పడు, కొలుసు బంగారి, ఎర్ర అప్పారావు, ఉత్తరావల్లి, తదితరులు అంతా పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు



రాజీనామా పత్రాలను చూపిస్తున్న బొండపల్లి -1,2 సచివాలయాల పరిధి వలంటీర్లు



దత్తిరాజేరు: రాజీనామా పత్రాలను చూపిస్తున్న సరయ్యవలస వలంటీర్లు

బొండపల్లి: ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ నిస్వార్థ సేవలందిస్తున్న తమపై టీడీపీ అధినేత చంద్రబాబు కుట్రపన్నారని, తన అనుచరులతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి విధుల నుంచి తమని దూరం చేశారని పలువురు వలంటీర్లు ఆరోపించారు. విపక్షాలు, ఎల్లోమీడియాకు ట్రలకు నిరసనగా... తమకు వలంటీర్లుగా సేవ చేసే అవకాశం కల్పించిన జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎంను చేసేందుకు ప్రచారంలో పాల్గొనేందుకు రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు. బొండపల్లి మండల కేంద్రంలోని సచివాలయం–1,2 పరిధిలో 22 మంది, బోడసింగిపేట గ్రామ పరిధిలో ఐదుగురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీని వాసరావు, సీహెచ్.సత్యవతితో పాటు ఎంపీడీఓ ఎస్.హరిహరరావుకు రాజీనామా పత్రాలను అందజేశారు.

దత్తిరాజేరు మండలంలో...

దత్తిరాజేరు: సరయ్యవలస గ్రామానికి చెందిన ఐదుగురు వలంటీర్లు శుక్రవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ చంద్రకుమారికి మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు.

పేదలకు మంచి చేసే ఉద్దేశం వారికి లేదు

- దుష్టులంతా ఒక చోట చేరారు
- పేదలకు అన్యాయం చేయాలని చూస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స సత్యనారాయణ



మంత్రి బొత్సకు హారతులు పడుతున్న మహిళలు

చీపురుపల్లి: రాష్ట్రంలో దుష్టులంతా ఒకే చోట చేరారని, పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీలోని పిల్లపేటలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లపేటలో అమ్మవా రిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు మంచి జరగాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయానికి దుష్టులంతా ఒక చోటకు చేరి పేదలకు అన్యాయం చేయా లని చూస్తున్నారని మండిపడ్డారు. పేదలకు నష్టం కలిగించాలనే దురుద్దేశంతో దుర్మార్గ ఆలోచనలు చేస్తున్నారని, ప్రజలంతా గమనించాలని సూచించారు. పెత్తందారులకు తప్ప పేదలకు మంచి చేయాలనే ఆలోచన వారికి లేదన్నారు. ఇదే నియోజకవర్గంలో కొంతమంది నాయకులు 2009లోనే రాజకీయాలకు స్వస్తి చెప్పినట్లు ప్రకటించారని, తిరిగి ఇప్పుడు రాజకీయాలు చేయడం చూస్తుంటే ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఇలాంటి నాయకులు టీడీపీలో మాత్రమే ఉంటారన్నారు. తామంతా సీఎం జగన్ నేతృత్వంలో ప్రజల కోసమే పని చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం సీఎం జగన్ నిరంతరం ఆలోచన చేస్తున్న నేపథ్యంలో తాము కూడా ఇక్కడి ప్రజలకు అండగా ఉండాలనే ఆశయంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు వేసే ఓటుతో వచ్చిన అధికారాన్ని వారి అభివృద్ధి కోసమే వినియోగించామని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొత్స సందీప్, నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, సతివాడ అప్పారావు, మహంతి ఉమ, గంట్యాడ బుజ్జి, సతివాడ ఆదికృష్ణ, గంట్యాడ విష్ణు పాల్గొన్నారు.